క్లుప్తంగా

పారిశుధ్య సిబ్బందికి దుస్తుల పంపిణీ



కొంకుదురులో పారిశుధ్య సిబ్బందికి దుస్తులు అందిస్తున్న దాతలు

బిక్కవోలు: మండలంలోని కొంకుదురు గ్రామంలో పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి రెడ్డి సంక్షేమ సంఘం సెక్రటరీ తాడి వీర్రెడ్డి దుస్తులు పంపిణీ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండడానికి కారణమైన పారిశుధ్య సిబ్బందికి తమ వంతుగా దుస్తులు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కొంకుదురు రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొవ్వూరి వెంకట రామారెడ్డి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వేలం పాట వాయిదా



వేలం పాట నిర్వహిస్తున్న అధికారులు

పెదపూడి: స్థానిక సోమేశ్వరస్వామి వారి ఆలయం వద్ద దేవదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఆక్వా సాగు వేలం హెచ్చు పాట రాని కారణంగా వాయిదా వేసినట్లు ఆలయ ఈఓ వద్దాది సత్యనారాయణ తెలిపారు. దేవాలయానికి చెందిన 6.14 ఎకరాల సాగుభూమికి ఆక్వా సాగు నిమిత్తం వేలం నిర్వహించగా రైతులు ఏడాదికి రూ.1.52 లక్షలకు మాత్రమే పాట పాడారన్నారు. హెచ్చు పాట రాని కారణంగా తమ శాఖ అధికారుల ఆదేశాలతో వాయిదా వేశామన్నారు. కార్యక్రమంలో కాకినాడ డివిజన్ ఇన్‌స్పెక్టర్ ఫణీంద్ర కుమార్, మోర్త మురళీ వీరభద్రరావు, రాజు, సోమరాజు, వేణు, ఎస్‌ఐ శోభన్‌కుమార్ పాల్గొన్నారు.

పేకాడుతున్న ఎనిమిది మంది అరెస్టు

సీతానగరం: కూనవరంలో పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేసినట్టు ఎస్సై టి.రామకృష్ణ సోమవారం తెలిపారు. అందిన సమాచారం మేరకు ఎస్సై రామకృష్ణ తన సిబ్బందితో కూనవరం శివారున పేకాటాడుతుండగా దాడి చేసి అదే గ్రామానికి చెందిని ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి రూ.3,770 స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేశామన్నారు. వారిని కోర్టులో హాజరుపరచనున్నట్టు ఎస్సై రామకృష్ణ తెలిపారు.

విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు

బిక్కవోలు: మండలంలోని బలభద్రపురం గ్రామం వెలంపేట వద్ద నూతనంగా నిర్మించిన ఆలయంలో మిక్కిలి దుర్గయ్య శాస్త్రి, మహంకాళి వెంకటరమాశాస్త్రిల ఆధ్వర్యంలో కోదండ రామ విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ నెల 20న ఆలయంలో స్వామివారి విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్న సందర్భంగా గోపూజ, మండప పూజ, వేదపారాయణ, క్షీరాభిషేకం, హోమాలు జరిపారు.

రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అడ్వైజర్‌గా గురుదత్త ప్రసాద్



గురుదత్త ప్రసాద్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

రాజమహేంద్రవరం సిటీ: రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అడ్వైజర్‌గా మేడా గురుదత్త ప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు ఈనెల 16వ తేదీ ఉదయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ ఉత్తర్వులు జారీ చేశారు. స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి ఐక్యరాజ్య సమితి అవార్డు పొందిన మేడా గురుదత్ ప్రసాద్ జనసేన పార్టీలో రాజానగరం నియోజక వర్గంలో కీలక బాధ్యతలు నిర్వహించి ఇటీవల ఆ పార్టీతో విభేదించి వైఎస్సార్ సీపీలో చేరారు. సోమవారం రాజమహేంద్రవరం వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజాను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పుష్ప గుచ్ఛం అందించి అభినందించారు.

ఆకట్టుకుంటున్న వస్త్ర ప్రదర్శన

రాజమహేంద్రవరం సిటీ: నగరంలోని జేఎన్‌రోడ్ జేకే గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన వసుధ ఫ్యాషన్ లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శన, విక్రయాలు మహిళలను ఆకట్టుకుంటున్నాయని నిర్వాహకులు ప్రవీణ్ కుమార్, సీతాకాంత్ సోమవారం తెలిపారు. దేశ నలుమూలల నుంచి ప్రఖ్యాతి గాంచిన సుమారు 50కు పైగా డిజైనర్స్ రూపొందించిన వస్త్రాలను ప్రదర్శనలో ఉంచామన్నారు. ముంబై, ఢిల్లీ, అహ్మదాబాద్, జైపూర్, కోల్‌కతా, మధ్యప్రదేశ్, చెన్నై, హైదరాబాద్ నగరాల నుంచి ప్రముఖ డిజైనర్లను తీసుకొచ్చిన వస్త్రాలను పరిచయం చేస్తున్నామన్నారు.

ఆర్బీకేలు రైతు నేస్తాలు

- సొంత గ్రామాల్లోనే రైతులకు సేవలు
- ఆనందం వ్యకం చేస్తున్న అన్నదాతలు



రామేశ్వరంలో రైతు భరోసా కేంద్రం

పెదపూడి: గత టీడీపీ హయాంలో ఆరుగాలం కష్టపడి పనిచేసే అన్నదాత కష్టాలు ఎవరికీ పట్టేవి కావు. నేటి పరిస్థితి అందుకు పూర్తి భిన్నం. పాదయాత్రలో రైతుల కష్టాలను కళ్లారా చూసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక అన్నదాతకు అండగా నిలబడ్డారు. విత్తనం నుంచి విక్రయం వరకూ ప్రతి దశలో రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వడంతో పాటు సకల సేవలను అందించేందుకు ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటుచేశారు. ఇప్పుడవి ఊరూరా రైతు నేస్తాలుగా మారాయి. అంతేకాదు దేశంలోని ఇతర రాష్ట్రాలకు సైతం ఆదర్శంగా నిలుస్తున్నాయి.

అందుబాటులో సకల సేవలు

గతంలో రైతులకు ఏ అవసరం వచ్చినా మండల కేంద్రాల్లో ఉండే వ్యవసాయశాఖ కార్యాలయానికి వెళ్లాల్సి వచ్చేది. ప్రస్తుతం ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడంతో రైతులు వారి సొంత గ్రామాల్లోనే అన్ని రకాల సేవలు పొందుతున్నారు. ఆర్బీకేల్లో భూసార పరీక్షలు నిర్వహించి రైతులకు సలహాలు ఇస్తుండడం ఎంతో ఉపయోగకరంగా మారింది. పెదపూడి మండలంలో 18 రైతు భరోసా కేంద్రాల్లో 12,300 మంది రైతులకు సేవలందిస్తున్నారు. రబీ సీజన్‌కు మండలంలో 18,000 ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. 2,221 మంది రైతులకు పంట రుణ అర్హత కౌలు కార్డులు పంపిణీ చేశారు. గత నాలుగేళ్లలో రైతులకు నాలుగు వరి కోత యంత్రాలు, నాలుగు పెద్ద ట్రాక్టర్లు, 9 పవర్ టిల్లర్లు పంపిణీ చేశారు.

కియోస్క్‌లతో ఎన్నో ప్రయోజనాలు

ఆర్బీకేల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కియోస్క్‌లతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుంది. రైతులకు కావాల్సిన ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు 48 గంటల్లోనే నేరుగా రాయితీపై రైతులకు అందుతున్నాయి.

ఈ–క్రాప్ నమోదు

ప్రతి రైతు వారు సాగు చేసిన పంటలకు ఈ–క్రాప్ నమోదు చేయించుకుంటున్నారు. తద్వారా విపత్తులు, తుఫాన్ల కారణంగా పంట నష్టపోతే ప్రభుత్వం నుంచి పంట నష్టపరిహారం పొందే అవకాశం కలిగింది. ఈ–క్రాప్ సర్టిఫికెట్ ద్వారా రైతులకు బ్యాంకులు పంట రుణాలు అందజేస్తున్నాయి.

అన్నదాతలకు అండ



నాకు రైతు భరోసా పథకం ద్వారా నాలుగుసార్లు రూ.54 వేలు వచ్చింది. మూడు సార్లు పంటల బీమా ద్వారా రూ.45 వేలు, ఇన్‌పుట్ సబ్సిడీ ద్వారా మరో రూ.18 వేలు అందింది. నేను 32 ఏళ్లగా వ్యవసాయం చేస్తున్నాను. ఒక రైతుగా ఇంత లబ్ధి ఎప్పుడూ అందుకోలేదు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలబడుతోంది.

– తోటకూర సత్యనారాయణ, రైతు, కరకుదురు

సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం



నాకు రైతు భరోసా పథకం ద్వారా నాలుగుసార్లు కలిపి రూ.54 వేలు, సున్నా వడ్డీ రూపేణా రూ.15 వేలు వచ్చింది. రైతు భరోసా కేంద్రాల్లో ఖరీఫ్, రబీ సీజన్‌లో చేపట్టే ఈ–క్రాప్ బుకింగ్‌తో ప్రయోజనం కలుగుతుంది. ప్రకృతి వైపరీత్యాలతో పంటకు నష్టం వాటిల్లితే పంటల బీమా అందిస్తున్నారు. రైతుల కోసం పరితపిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటాం.

– దుంగా దుర్గా ప్రసాద్, కౌలు రైతు, పెదపూడి

తక్కువ ధరకే ఎరువులు, విత్తనాలు

రైతు భరోసా కేంద్రాల్లో ప్రభుత్వం అన్ని రకాల ఎరువులు, విత్తనాలను రైతులకు రాయితీపై అందిస్తుంది. సీజన్‌తో సంబంధంలేకుండా రైతులకు అవసరమైన అన్ని రకాల ఎరువులు, విత్తనాలు ఆర్బీకేల్లో లభ్యమవుతున్నాయి.

వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయానికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీటీసీ సత్తిబాబు

రంగంపేట: రానున్న ఎన్నికల్లో రాజమహేంద్రవరం పార్లమెంట్ వైఎస్సార్ సీపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాసరావు, అనపర్తి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి విజయానికి శెట్టిబలిజ సోదరులందరూ కృషి చేయాలని వెంకటాపురం గ్రామ ఎంపీటీసీ సభ్యుడు నురుకుర్తి సత్తిబాబు, గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ అంసూరి శ్రీనులు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని వెంకటాపురంలో ఆదివారం రాత్రి శెట్టిబలిజ సోదరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బీసీ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సారథ్యంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం హయాంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. సంక్షేమం, అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో మనమంతా కలిసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్ సీపీ వైస్ ప్రెసిడెంట్ అంసూరి ఏసుబాబు, సూరంపూడి ప్రశాంత్‌కుమార్, అంచూరి అప్పారావు, బొంతు సత్తిబాబు, దొంగల వీర్రాజు, రమణ పాల్గొన్నారు.

దివ్యాంగులకు ట్రైసైకిళ్ల అందజేత



ట్రైసైకిళ్లను అందజేస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

మధురపూడి: కోరుకొండకు చెందిన దివ్యాంగులైన దేవరపల్లి చిన పోశయ్య, పెద్ద పోశయ్యలకు ట్రైసైకిళ్లను ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా పంపిణీ చేశారు. ఆదివారం ఆ గ్రామంలో నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో బయటకు వెళ్లాలంటే చాలా ఇబ్బంది అవుతుందంటూ దివ్యాంగ అన్నదమ్ములు తమ సమస్యను ఎమ్మెల్యేకి విన్నవించుకున్నారు. జక్కంపూడి రాజా వెంటనే ట్రైసైకిళ్లను రప్పించి, అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటేయండి

- ఎమ్మెల్యే సతీమణి సత్తి ఆదిలక్ష్మి
- దోమాడలో ఎన్నికల ప్రచారం



దోమాడలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సతీమణి సత్తి ఆదిలక్ష్మి

పెదపూడి: రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగిస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించడానికి ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి సతీమణి ఆదిలక్ష్మి కోరారు. మండలంలోని దోమాడలో ఆమె సోమవారం ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు ఆమెకు పెద్ద ఎత్తున హారతిలిచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి సత్తి ఆదిలక్ష్మి మాట్లాడుతూ గత ఐదేళ్లలో కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేశామన్నారు. రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకుంటే ప్రజలకు మరింత సంక్షేమ చేకూరుతుందన్నారు. సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా తన భర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డిని, ఎంపీగా గూడూరి శ్రీనివాస్‌ను భారీ మెజార్టీతో గెలిపించి మరోసారి వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేద్దామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, పి.చంద్రకళ, మేడపాటి విజయ, సర్పంచ్ మీనవల్లి శారదదేవి, ఉప సర్పంచ్ గుడాల అనంతలక్ష్మి, చీపూరి శ్రీను, దున్నే అప్పారావు, టేకుమూడి కుట్టయ్య, కంటే జగదీష్, పార్టీ మండల కన్వీనర్ గుత్తుల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పది పరీక్షలు

పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు



రాజానగరం జెడ్పీ ఉన్నత పాఠశాల వద్ద పదో తరగతి పరీక్షకు హాజరైన విద్యార్థులు



బిక్కవోలు పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులను తనిఖీ చేస్తున్న ఉపాధ్యాయులు



పెదపూడి ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన ఎస్‌ఐ శోభన్‌కుమార్



అనపర్తి జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో తమ రూమ్ నంబరు చూసుకుంటున్న విద్యార్థినులు

అనపర్తి: మండలంలో పదోతరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. కుతుకులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అనపర్తిలోని బాలుర, బాలికల జెడ్పీ ఉన్నత పాఠశాలలు, అనపర్తి జీబీఆర్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో ఏర్పాటు చేసిన నాలుగు పరీక్షా కేంద్రాల్లో మొత్తంగా 889 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉంది. అయితే తొలిరోజు పరీక్షకు 862 మంది విద్యార్థులు హాజరుకాగా 27 మంది గైర్హాజరైనట్లు ఎంఈఓ కార్యాలయ వర్గాలు తెలిపాయి. స్థానిక జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని స్క్వాడ్ అధికారి, దేవరాపల్లి ఎంఈఓ తిరుమలదాస్ బృందం తనిఖీ చేసింది.

పెదపూడి: మండలంలో పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగాయని ఎంఈఓ–1 వెంకటేశ్వరరావు తెలిపారు. పెదపూడి ఉన్నత పాఠశాల, జి.మామిడాడ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలు, సంపర జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో మొత్తం 760 మందికి గాను 756 మంది విద్యార్థులు పరీక్ష రాశారని ఆయన తెలిపారు. ఆయా పరీక్షా కేంద్రాలను ఎస్‌ఐ శోభన్‌కుమార్ పరిశీలించారు.

రంగంపేట: మండలంలోని రంగంపేట, వడిశలేరు, సింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్టు మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి రోజు తెలుగు పరీక్షకు మూడు కేంద్రాల్లోను కలిపి మొత్తం 618 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా, 601 మంది హాజరయ్యారన్నారు. మరో 17 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.

బిక్కవోలు: మండలంలోని బిక్కవోలు, పందలపాక 1, 2, బలభద్రపురం, ఇలపల్లి ఉన్నత పాఠశాలల్లోని పరీక్షా కేంద్రాల్లో 611 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 599 మంది విద్యార్థులు హాజరయ్యారని బిక్కవోలు ఎంఈఓ–1 సీహెచ్ సత్యనారాయణ తెలిపారు.

రాజానగరం: పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలో ఏర్పాటు చేసిన తొమ్మిది సెంటర్లలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి 1095 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా వివిధ కారణాలతో 8 మంది గైర్హాజరయ్యారు. పరీక్షకు హాజరైన వారందరికీ అవసరమైన మౌలి సదుపాయాలు కల్పించడంతోపాటు హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేశామని ఎంఈఓలు రామన్నదొర, జ్యోతిప్రసాద్‌లు తెలిపారు.

కోరుకొండలో

కోరుకొండ మండలంలో ఏర్పాటు చేసిన ఎనిమిది పరీక్షా కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలకు 1306 మందికి 1257 మంది హాజరయ్యారని ఎంఈఓ పి. కుసలవదొర తెలిపారు. 49 మంది హాజరుకాలేదన్నారు.

తెలుగు పరీక్షకు 35 మంది గైర్హాజరు

సీతానగరం: మండలంలో జరిగిన పదో తరగతి తెలుగు పరీక్షకు 619 మంది విద్యార్థులు హాజరయ్యారు. మండలంలో పదో తరగతి విద్యార్థులు 654 మంది పరీక్షలు రాయాల్సి ఉంగా 35 మంది గైర్హజరయ్యారని ఎంఈఓ కె.స్వామినాయక్ తెలిపారు.

ఎన్‌ఎస్‌ఎస్ స్పెషల్ క్యాంపు ప్రారంభం



నాగరత్నం కాలనీలో శుభ్రం చేస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు

సీతానగరం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో నాగరత్నం కాలనీలో ఎన్‌ఎస్‌ఎస్ స్పెషల్ క్యాంపును ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.చిట్టిబాబు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమాజసేవ ముందుండాలన్నారు. సింగవరం సర్పంచ్ చినపోశయ్య మాట్లాడుతూ యువత తమ సమయాన్ని గ్రామాల అభివృద్ధికి కేటాయిస్తే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఉపసర్పంచ్ మంగ, కాలేజ్ ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ కమిటీ మెంబర్స్ డాక్టర్ బి.రాజారావు, కనకం సత్యనారాయణ మాట్లాడారు. అనంతరం ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం.సుధామయి ఆధ్వర్యంలో మధ్యాహ్నం సింగవరం పంచాయతీ పరిధిలోని నాగరత్నం కాలనీ రైతు భరోసా కేంద్రం ఆవరణను ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటేష్, డాక్టర్ మాదవ్, లైబ్రేరియన్ శివప్రసాద్, ఫణీంద్రకుమార్, రైతు భరోసా అధ్యక్షుడు పోశయ్య, ఎలక్ట్రికల్ ఇంజినీర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

సామాజిక సేవకు పురస్కారాలు



పురస్కారాలు అందుకున్న ఎన్‌ఎస్‌ఎస్ పీఓ, వలంటీర్లను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ ధనరాజ్

రాజానగరం: గ్లోబల్ పీస్ యూత్ కమిటీ 5వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జాతీయ స్థాయిలో వివిధ రంగాలలో విశిష్ట సేవలందిచిన వారికి పురస్కారాలు లభించాయి. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో హంస్రాజ్ కళాశాలలో శనివారం జరిగిన ఈ పురస్కారాలను గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ పీఓ. షేక్ మీరా, వలంటీర్ బి.సాయిశశాంక్ అందుకున్నట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎండీ ధనరాజ్ తెలిపారు. వారిని పలువురు అభినందించారు.

డెయిరీ ఫుడ్స్‌పై విజిలెన్స్ దాడులు

రాజానగరం: దివాన్‌చెరువులోని బాబా డెయిరీ ఫుడ్స్ (ఐస్ క్రీమ్ తయారీదారులు)పై రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. ప్యాకింగ్‌కి లైసెన్స్ లేకపోవడం, కొన్ని ప్యాకెట్లపై తయారైన తేదీ, ఇతర వివరాలు ప్రచురించకపోవడంపై కేసు నమోదు చేశారు. టెస్టుల కోసం కొన్ని నమూనాలను సేకరించారు. ఇప్పటికీ ట్రేడ్ లైసెన్స్ పొందకపోవడంతో గ్రామ పంచాయతీ కార్యదర్శి రూ.2,024 ఫైన్ వేశారు. ఈ సందర్భంగా రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ కేఎస్ఎస్‌వీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఐస్ తయారీ, విక్రయించేవాళ్లు, స్వీట్ స్టాల్స్, రెస్టారెంట్స్ యజమానులు కచ్చితంగా పరిశుభ్రతలను పాటించాలని, స్టేఫీ అధికారుల సూచనలను పాటిస్తూ వినియోగదారులకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలన్నారు. లేకుంటే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. విజిలెన్స్ అధికారులు ముత్యాల నాయుడు, భార్గవ రమేష్, జగన్నాధరెడ్డి, కిషోర్‌లతో పాటు ఫుడ్స్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ, రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.

ఫ్లయింగ్ స్క్వాడ్ విధులు అత్యంత కీలకం

రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జేసీ తేజ్‌భరత్



సమావేశంలో మాట్లాడుతున్న రూరల్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జేసీ తేజ్‌భరత్

రాజమహేంద్రవరం రూరల్: ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంలో ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాల విధులు అత్యంత కీలకమని రాజమహేంద్రవరం రూరల్ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్.తేజ్ భరత్ పేర్కొన్నారు. సోమవారం ఆయన రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో ఫ్లయింగ్‌స్క్వాడ్ బృందం, స్టాటిక్ సర్వైలెన్స్ బృందం, వీడియో విజిలెన్స్ సర్వైలెన్స్ బృందాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ, సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించడంలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిస్టిక్ సర్వైవల్ బృందాలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. బృందాలు వారి బాధ్యత సక్రమంగా నిర్వహించాలన్నారు. నిఘా నిర్వహించడం తోపాటు ఎప్పటికప్పుడు నివేదికలు పంపాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి, డిప్యూటీ కలెక్టర్ ఐ.సాయిబాబు, రాజమండ్రి రూరల్ తహసీల్దార్ వై.కె.వి అప్పారావు, కడియం తహసీల్దార్ వి.రమాదేవి, ప్లానింగ్ అధికారి కోటయ్య పాల్గొన్నారు.

వైటీసీ శిక్షణ కార్యాలయంలో ఏర్పాట్ల పరిశీలన

వివిధ విభాగాల ద్వారా నిర్వర్తించే ఎన్నికల విధుల కోసం స్థానిక వైటీసీ ప్రాంగణంలో చేసిన ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని రూరల్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ ఎస్.తేజ్‌భరత్ అన్నారు. సోమవారం సాయంత్రం వైటీసీ శిక్షణ కార్యాలయ ఆవరణలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో భాగంగా 16 విభాగాల ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణ వ్యవస్థను పర్యవేక్షిస్తున్నట్టు తెలిపారు. ఆ మేరకు అక్కడ పనిచేస్తున్న అధికారులు, సిబ్బందికి విధులను నిర్వర్తించడం కోసం తాత్కాలికంగా ఆయా విభాగాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. పూర్తి స్థాయిలో విధులను నిర్వర్తించడం కోసం అవసరమైన ఏర్పాట్లను పరిశీలించి తగిన సూచనలను చేస్తున్నామన్నారు. తహసీల్దార్ కార్యాలయానికి అతి సమీపంలో వున్న వైటీసీ కేంద్రం వద్ద అందుకు అనుగుణంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిబాబా, తహసీల్దార్ అప్పారావు, వి.రమాదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ ఆదేశాలు పాటించకుంటే చర్యలు

రాజమహేంద్రవరం సిటీ: కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దాటి ప్రవర్తిస్తే చర్యలు తప్పవని కమిషనర్ దినేష్‌కుమార్ సోమవారం హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో రాజమహేంద్రవరం అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో ఏవిధమైన రాజకీయ ప్రకటనలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులపై మోటారు వాహనాలపై, ఇతర ప్రచారాలని నిషేధించామన్నారు.

కిక్ బాక్సింగ్‌లో ‘నన్నయ’కు కాంస్యం



దినేష్‌ను అభినందిస్తున్న వీసీ ఆచార్య పద్మరాజు తదితరులు

రాజానగరం: ఆలిండియా యూనివర్సిటీస్ కిక్ బాక్సింగ్ చాంపియన్ షిప్‌లో ఆదికవి నన్నయ యూనివర్సిటీ విద్యార్థి సీహెచ్ దినేష్ కాంస్య పతకాన్ని సాధించారు. మీరట్‌లోని స్వామి వివేకానంద సుభార్తి విశ్వవిద్యాలయంలో జరిగిన ఈ పోటీల్లో కిక్ బాక్సింగ్ పురుషుల విభాగం 81 కిలోల కేటగిరిలో యూనివర్సిటీ అనుబంధంగా ఉన్న రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దినేష్ కాంస్య పతకాన్ని అందుకున్నాడని వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని వీసీతోపాటు రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, స్పోర్ట్సు బోర్డు సెక్రటరీ డాక్టర్ బి. రామ్‌గోపాల్, కర్నల్ సత్యనారాయణ, పీడీ డాక్టర్ మధుకుమార్, రాజోలు కళాశాల అధ్యాపకుడు ఎస్.రాజు తదితరులు అభినందించారు.